# నెల్లూరులో ఉన్న ప్రతి పార్కును అందంగా తీర్చిదిద్దుతున్నాం : మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త- వైద్యం** బోడిగాడి తోట సమీపంలో అరవపాలెంలో మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. స్థానికుల కోరిక మేరకు అక్కడ ఒక్క అంధమైన పార్కును నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. అరవపాలెంలో సామాన్య మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసిస్తూ ఉండడంతో వారి పిల్లలకి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక టీడీపీ నేత వెంకరెడ్డి తెలిపారు. దాదాపు ఎకరా స్థలంలో పెద్ద పార్కును నిర్మించేందుకు మంత్రి నారాయణ అధికారులకు ఆదేశించారు. చిల్డ్రన్స్ పార్కులో తరహాలో అతి పెద్ద పార్కును అరవఎపాలెంలో నిర్మించేందుకు మంత్రి నారాయణ నిర్ణయం తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్కు అరవపాలెంలో సమీపంలో ఉండే అన్ని డివిజన్ ప్రజలకి అందుబాటులో ఉంటుందని టీడీపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డితో పాటు లెక్కల వెంకరెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళులు అర్పించిన వేమిరెడ్డి దంపతులు




**నెల్లూరు రూరల్, మే 11, ప్రభాతవార్త** మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ త్యాగాన్ని దేశమంతా గుర్తు పెట్టుకుంటుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసరంలో వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని వారు కొద్దిసేపు మోనం పాటించారు. జోహార్ మురళీ నాయక్, అమర్‌రహే మురళీ నాయక్ అంటూ నినాదాలు చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ముంగర గోపాల్, యాకసిరి వెంటకరమణమ్మ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ చైర్మన్ గా మాలేపాటి



**కావలి రూరల్, మే 11 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బా నాయుడు ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమితులు కావడం జరిగింది ఈ సందర్భంగా కావలి నియోజకవర్గం లో ని టిడిపి నాయకులు కార్యకర్తలు మాలేపాటి అభిమానులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

## పెంచలలో గోవిందో..గోవిందా నామస్మరణలతో మారుమోగిన కోన గిరులు

..నృసింహ జయంతి నాడు కోనకు పోటెత్తిన భక్తులు ..పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు



**పెంచలకోన (రాపూరు), మే11, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ఆదివారం నృసింహ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు పెంచలో గోవిందో..గోవిందా అంటూ చేసిన గోవింద నామస్మరణలతో పెంచలకోనలో కోండ కోనలు ప్రతిధ్వనించాయి. శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో విశేష పర్వదినమైన నృసింహ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని తలనీలలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎండవేడి ఎక్కువ వుండటంతో స్వామి వారి కోనేరులో పలువురు స్నానాలు చేసి సేద తీరారు. సంతానం లేని మహిళలు అమ్మవారి ఆలయం పక్కనే వున్న చెట్టుకు సంతానం కలగాలని వారి చిర పైటను చింపి అందులో రాళ్ళు పెట్టి తమకు సంతానం ప్రసాదించాలంటూ చెట్టుకు ఊయల ముడుపులు కట్టారు. ఆరోగ్యం సరిగా లేని మహిళలు స్వామివారి ఆలయం, అమ్మవారి ఆలయం ముందు వరపడి మొక్కుకున్నారు. ఎండదాటికి తట్టుకోలేక భక్తులు ఆలయం పరిసరాలలో వున్న చెట్ల కింద సేద తీరారు.కోనకు పెద్ద ఎత్తున వస్తున్న భక్తులకు దాతలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. రాపూరు పెంచలకోన రోడ్డులో రాపూరు పడమర వీధి మిత్ర బృందం అన్నదానం ఏర్పాటు చేయగా, ఆర్.ఎస్.ఎస్ రాపూరు శాఖ వారు, రాపూరు మండల ముదిరాజ్ అసోషియేషన్ వారు మజ్జిగ,మంచినీరు సరఫరా చేశారు. బోజ్జనపల్లి పంచాయితీకి చెందిన మూరంరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి, భక్తులకు మజ్జిగ, మంచినీరు. సరఫరా చేశారు. వెలుగోను క్రాస్ రోడ్డు వద్ద వెలుగోను యూత్ అసోసియేషన్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెంచలకోనలో సైతం పలువురు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11,30 కి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామికి, ఉభయ దేవేరులకు ప్రత్యేకంగా పలు రకాలైన సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం (అభిషేకం), శాస్త్రో క్తంగ నిర్వహించారు. ఇందులో బాగంగా స్వామి వారిఆస్థాన మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు,పెరుగు, నెయ్యి, తేనే, పంచ దార వంటి పంచామృతాలతో పాటు, పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం (అభిషేకం), శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి అభిషేకా న్ని తిలకించారు. నెల్లూరు రెవెన్యూ డివిజన ల్ అధికారి నాగా సంతోష్ అనూ ష, బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, పలువురు సేవా కమిటీ సభ్యులు, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, తిరుమల వేదపాఠశాల పంచారాత్ర ఆగమపండితుడు రామానుజాచార్యులు, ఆలయ ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి తదితరులున్నారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కండలేరులో 44.425 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే 11, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయం నాటికి జళాశయంలో 44.425 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 945 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1115 క్యూసెక్కులు అవుట్ ప్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# పంచేడులో విద్యుత్ సబ్‌స్టేషన్‌కి భూమి పూజ

❖ రైతు అమర్‌నాద్‌రెడ్డి దాతృత్వం అభినందనీయం

❖ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంస



**బుచ్చి మే 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు వద్ద మినగల్లుకు వెళ్ళేదారిలో 2 కోట్లా 77 లక్షల వ్యయంతో 33 / 11 కెవి సబ్‌స్టేషన్‌కి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సబ్‌స్టేషన్ మంజూరు అయినా దానికి స్దలం దొరకడం కొంత ఇబ్బంది అయిందని ఆ సమయంలో పంచేడుకు చెందిన పెనాక అమర్‌నాద్‌రెడ్డి మంచి మనస్సు తో స్దలాన్ని ఉచితంగా ఇవ్వడం అభినందనీయమని అమర్‌నాద్ రెడ్డి ని ప్రశంసించారు.

❖ కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకొని ముందుకు వెళుతుందని అన్నారు. కోవూరు నియోజకవర్గంలో 2కోట్లా 77 లక్షల వ్యయంతో 33/11 కెవి సబ్‌స్టేషన్ మంజూరు చేసిన విద్యుత్‌శాకా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ వల్ల ఇస్కపాళెం, పంచేడు,అన్నారెడ్డిపాళెం గ్రామాల పరిధిలో లో ఓల్టేజి సమస్య ఉండదని అన్నారు. ప్రజలు సోలార్ పైన కూడా దృష్టి సారించాలని అన్నారు. సోలార్ ప్యానల్ పెట్టుకుంటే 60 వేల రూపాయాలు నుండి 78 వేలు వరకు సబ్సిడి వస్తుందని అన్నారు. ఒక్కసారి సోలార్ ప్యానల్ పెట్టుకుంటే 20-25 సంవత్సరాల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరు సోలార్ ప్యానల్స్ వినియోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, జెన్కో ఏడి రమేష్ చౌదరి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి, మినగల్లు సర్పంచ్ పూజిత,రాము, పెనాక అమర్‌నాద్‌రెడ్డి కుటుంబసభ్యులు, బత్తల హరికృష్ణా,ఎం.వి శేషయ్య,ఏటూరు శివరామకృష్ణారెడ్డి,కోడూరు కమలాకర్‌రెడ్డి,కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, వింజం రామానాయుడు, వల్లూరు రాఘవరెడ్డి ,తాళ్ళ నరసింహస్వామి,వల్లూరు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్ ,ట్రాన్స్‌కో ఏడి సతీష్, టౌన్‌ఏఇ మనోహార్, రూరల్ ఏఇ శ్రీనివాసులు, సంగం ఏఇ మన్మదరావు,టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యాక్షురాలు నాగిరెడ్డి కీర్తనారెడ్డి, మహేంద్ర,రఘురాంరెడ్డి, పలువురు టిడిపినాయకులు, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గోన్నారు.



# అత్యుత్తమ ప్రమాణాలతో నారాయణ సీబీఎస్ఈ స్కూల్ ప్రారంభం

మైపాడు గేట్ ప్రశాంతి నగర్లో నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన వేమిరెడ్డి





**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త-విద్య** నగరంలోని ఐపాడ్ గేట్ ప్రశాతి నగర్‌లో నారాయణ సీబీఎస్ఈ పాఠశాలను నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు. సువిశాల నూతన భవనంలో ఆదివారం ప్రత్యేక పూజల అనంతరం పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ స్థాయి నాణ్యత ప్రమాణాలతో సువిశాలమైన ప్రాంగణంలో నారాయణ విద్యా సంస్థల నూతన సీబీఎస్ఈ బ్రాంచ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన సగటు విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని అధునాతన వసతులతో నాణ్యమైన శిక్షణ అందించేందుకు ఈ ప్రాంతంలో నారాయణ నూతన శాఖను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నర్సరీ నుండి 9వ తరగతి వరకు మెడికల్, ఈ చాంప్, ఐఐటీ, ఒలంపియాడ్ సిలబస్‌తో కూడిన వివిధ రకాల ఫౌండేషన్ కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. నిష్ణాతులైన అధ్యాపక బృందం ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యంగా నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు వివిధ క్రీడా పోటీల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. జూన్ 12వ తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయని ఇప్పటికే అడ్మిషన్లు జరుగుతున్నాయని భాస్కర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు అకాడమిక్ డీన్లు, ప్రిన్సిపాల్, ఆర్ఐ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో పంటకు నీరందించడం ఒక చరిత్ర

- ఇండియాతో యుద్ధం చేసే స్థాయి పాకిస్థాన్‌కు లేదు
- లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త- వైద్యం** ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు సంబంధించి 5.24 లక్షల ఎకరాల(రబీ)రెండో పంటకు నీరు అందించడం ఒక చరిత్ర అని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు సంతపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం ఆత్మకూరు నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా రైతాంగానికి గతంలో ఎన్నడూ లేని విధంగా సోమశిల ద్వారా రెండో పంటకు సాగునీరు విడుదల చేయడం చరిత్రలో మొదటి సారని అన్నారు. గతంలో ఎన్నడు నాన్ డెల్టాకు నీళ్ల విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సహకారం, కృష్ణా జలాలు, పెన్నా పరివాహక ప్రాంతంలో సమృద్ధి నీరు, సోమశీల, కండలేరులలో మిగులు జలాలు, సక్రమ నీటి నిర్వహణ సామర్థ్యంతో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు నీటి విడుదల సాధ్యమైందన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో అత్యధికంగా 1 లక్షా 80 వేల ఎకరాలకు ఇవ్వడమే జరిగిందని, రెండో పంటకు ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం ఇదే తొలిసారన్నారు. ఇంత పెద్ద ఎత్తున నీరందించడం పేద మధ్య తరగతి రైతాంగం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెరిగిన పెన్నా ఆయకట్టుననుసరించి పెన్నా డెల్టాలోని 2 లక్షల ఎకరాలకు 22 టీఎంసీల నీరు, అలాగే నాన్ డెల్టా లోని 4 కాలువల ద్వారా లక్షా 64 వేల ఎకరాలకు 16 టీఎంసీల నీటిని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 16 టీఎంసీల నీటిని నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని వెంటగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలలోని 36 వేల ఎకరాలకు, అలాగే తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవీడు తదితర నియోజకవర్గాలలోని 1 లక్షా 24 వేలఎకరాలుమొత్తం కలిపి ఐదులక్షల ఇరవైనాలుగు వేల ఎకరాలకు రెండో పంటకు సాగునీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా తిరుపతి, శ్రీకాళహస్తి, వంటి పుణ్య క్షేత్రాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కండలేరు జలాశయంలో పది టీఎంసీల నీటినిఎక్కువపరిమాణంలోనిల్వ చేశామన్నారు.

**ఇరిగేషన్ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు :** గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిన దశ నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ ఇరిగేషన్ కాలువలపై స్వయంగా పర్యటిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు అని అన్నారు. ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా మొదటి పర్యటనలోనే సోమశిల ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు రిపేర్లను వెంటనే పూర్తి చేయమని ఆదేశించడమే కాకుండా సోమశిల హైలె వల్ కెనాల్‌కు నిధులు మంజూరు చేశారన్నారు. మెట్ట ప్రాంత రైతాంగానికి ప్రాధాన్యతనిస్తూ సాగునీరు అందించే కార్యక్రమంతో పాటు పరిశ్రమల స్థాపనకు సైతం బాధ్యత తీసుకుంటామని ఇటీవల జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి తెలిపారన్నారు. సామాన్య మధ్య తరగతి రైతాంగం పట్ల నిబద్ధత గల ప్రభుత్వం తమదన్నారు. అదే విధంగా మంగళగిరి, నెల్లూరు నగర పరిధిలోని భగత్ సింగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో వాగు పోరంబోకు, నదీ పరివాహక ప్రాంతాల్లో ఇబ్బంది లేని ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ఇటీవల మంత్రి వర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ఆమోదించారన్నారు. సోమశిల గేట్లు మార్పిడి, రోప్, గ్రీసింగ్ పనుల టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలో చేపడతామన్నారు.

**22మందికి 37.25 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ:** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో అవకాశం లేని పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన 22 మందికి రూ.37,25,213 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. ఇందులో ఆత్మకూరు మండలం నుండి 6 మంది, మర్రిపాడు-4, ఏఎస్‌పేట-1, చేజర్ల-5, ఇతరులు ఇద్దరు ఉన్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 205 పేద కుటుంబాలకు రూ.2,59,28,251 రూపాయల ఆర్థిక లబ్ది ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందజేయడం పేద మధ్య తరగతి వర్గాల ప్రజలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న ఆపేక్షను తెలియజేస్తుందన్నారు.

**భరతమాత ముద్దుబిడ్డ మురళీనాయక్‌కు ఘన నివాళి:** పాకిస్థాన్‌తో జరుగుతున్న విరోచిత పోరాటంలో అమరుడైన మన రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి తామందరూ రుణపడి ఉంటామన్నారు. ఘనమైన ప్రజాస్వామ్యంతో పరిఢవిల్లుతున్న మన భారతదేశాన్ని ఎదుర్కొనే శక్తి ఉగ్రవాదమే విధానంగా మనుగడ సాగిస్తున్న పాకిస్థాన్‌కు లేదన్నారు. అమాయక భారతీయ మహిళల సింధూరాన్ని తుడిచేసిన ముష్కర పాకిస్థాన్ కుఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన మహిళా అధికారుల ఆధ్వర్యంలో మహిళా శక్తిని ఘనంగా చాటుతూ ఆపరేషన్ సింధూర్‌ను నిర్వహిస్తున్నారన్నారు.

**ఈనెల 27నుండి 29వరకు కడపలో మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్, టీడీపీ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి 29వరకు మూడు రోజుల పాటు కడప శివార్లలో మహానాడు నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో ఆత్మకూరు నియోజకవర్గం రాష్ట్రంలో మూడో స్థానంలో అలాగే శాశ్వత సభ్యత్వ నమోదులో రెండో స్థానంలో కొనసాగుతున్నట్లుగా తెలిపారు. ఇదే విధమైన స్ఫూర్తితో మహానాడు కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం నుండి అన్ని స్థాయిల కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## గ్రామ దేవత శ్రీ ఓసూరమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి ఎమ్మెల్యే సోమిరెడ్డి



మనుబోలు మే 11 ప్రభాతవార్త మనుబోలు మండలంలోని గురివిందపూడి గ్రామ దేవత శ్రీ ఓసూరమ్మ దేవాలయం ప్రహరీగోడ శంకుస్థాపన సర్వేపల్లి నియోజకర్గం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతులు మీదుగా ఆదివారం నాడు జరిగింది. ముందుగా శంకుస్థాపనకు తమ గ్రామానికి విచ్చేసిన సోమిరెడ్డి ఆడిపూడి శ్రీహరిరెడ్డి ఆద్వర్యంలో మేళతాళాలు బాణా సంచా మరియు చిన్నారుల కోలాటాల నడుమ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతు ముప్పల శెట్టి వెంకటకృష్ణయ్య ఆడిపూడి కృష్ణారెడ్డి జ్ఞాపకార్దం వారి కుమారులు రమేష్ బాబు, శ్రీహరిరెడ్డి తన చేతుల మీదుగా ప్రహరీగోడ శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామదేవత శ్రీ ఓ సూరమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. భక్తులందరు భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య,మస్తాన్‌నాయుడు, వేడిచెర్ల వెంకటరమణారెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజగౌడ్ రాయపాటి కిరణ్‌కుమార్ ,మధునాయుడు మండల వ్యాప్తంగా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తపోటు, మధుమేహం వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కావలి, మే11 ప్రభాతవార్త** రక్తపోటు, మధుమేహం సంబంధిత వ్యాధులపట్ల అప్రమత్తత అవసరమని కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్ తెలియచేశారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాలలో భాగంగా కావలి ఉదయగిరి రోడ్డులోని మిని స్టేడియంలో కోశాధికారి ఆరికట్ల మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్య అవగాహన శిబిరం, ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ, హిమోగ్లోబిన్‌శాతం, రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. కాలక్రమేణ జీవనశైలిలో వచ్చిన మార్పులు, ఒత్తిడి వలన మనదేశంలో ఎక్కువమంది అధికరక్తపోటు (బిపి) వ్యాధికి గురౌతున్నారని తెలియచేశారు. రక్తపోటు నివారణకు చికిత్స తీసుకోకపోతే మెదడులో రక్తస్రావం, పక్షవాతం వచ్చే అవకాశాలు ఉంటాయని తెలియచేశారు. మధుమేహం వ్యాధిపట్లకూడా జాగ్రత్తలు అవసరమని తరచూ పరీక్షలు చేయించుకుంటూ మందులు వాడాలని తెలిపారు. గుండెసంబంధిత వ్యాధులపట్ల కూడా అవగాహనతో ఉండాలని తెలిపారు. ఈ శిబిరంలో 200 మంది వృద్దులు, మార్నింగ్ వాకర్లకు వైద్యపరీక్షలు చేయడం జరిగింది. ఈ శిబిరంలో 12 మంది రక్తదానం చేశారు. ఈ సందర్బంగా ఇటీవల కావలి రెడ్‌క్రాస్ జీవిత పోషక సభ్యత్వం స్వీకరించిన డాక్టర్ ఆరికట్ల ఉమాచంద్, రోహిణి ఆక్వానీడ్స్ అధినేత వేలూరి జయచంద్రనాయుడు, డాక్టర్ విజయ్ భాస్కర్‌రెడ్డి, చిన్నిజాన్, జనిగర్ల మనోహర్, తుర్లపాటి వెంకటశేషాచలపతిరావులను మెమెంటోలు అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, వైస్‌ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు డాక్టర్ పామూరు శ్రీధర్, అంకినపల్లి రమేష్‌రెడ్డి, మద్దుల నరసింహారావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎస్‌కె.అబ్దుల్‌నయీమ్, రోటరీక్లబ్ బాధ్యులు డాక్టర్ కె.మాధవరెడ్డి, నల్లూరు రవికుమార్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ కె.సుబ్బారావు, జనవిజ్ఞానవేదిక ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సురే మదన్‌మోహన్‌రెడ్డి, బాపూజినగర్‌కాలనీ కమిటీ బాధ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బొట్లగుంట హరిబాబు, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, తటవర్తి వాసు, వింతా ప్రభాకర్‌రెడ్డి, ఆశా రామమోహన్, జయరామయ్య, ఎం.జమున, తదితరులు పాల్గొన్నారు.

## కలుగోళశాంభవి అమ్మవారికి 2లక్షలు విలువచేసే వెండి కిరీటం బహుకరణ



కావలి, మే11 ప్రభాతవార్త కావలి పట్టణంలోని కలుగోళశాంభవి అమ్మవారికి 2లక్షలు విలువచేసే వెండి కిరీటాన్ని కావలి పట్టణ ప్రముఖ న్యాయవాది, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, వారి సోదరుడు పోట్లూరి వెంకటరావులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆలయంలో ఆలయ ఈఓ. రాధా కృష్ణకు ఆదివారం అందచేయడం జరిగింది. ఈ సందర్బంగా అర్చకులు పోట్లూరి బ్రదర్స్‌ను ఆశీర్వదించారు.

## 12వ తేదీని శ్రీ కామాక్షితాయి సమేత శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణం

**కావలి, మే11 ప్రభాతవార్త** కావలి బుడమగుంట క్రాస్‌రోడ్డులో నిర్మితమవుతున్న శ్రీకామాక్షితాయి గంగాభవాని సమేత శ్రీమల్లికార్జునస్వామి దేవ స్థానం ఆవరణంలో కామాక్షితాయిసమేత శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణమహోత్సవం ఈ నెల 12వ తేదీ సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ద్రోణాదుల వెంకట కృష్ణారెడ్డి, లక్ష్మీసంపూర్ణమ్మలు ఆదివారం తెలియచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు. దాకా వెంకటరామిరెడ్డి లక్ష్మీనారాయణమ్మల సౌజన్యంతో ఉదయం నుండి భక్తి కార్యక్రమాలు, సాయంత్రం చక్రాల రాఘవేంద్రశర్మ సిద్దాంతిచే శివపార్వతుల కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. గాలిపాలెం ఆశ్రమం శ్రీహరి చిన్నవెంకయ్యస్వామి ఆశీస్సులతో రెండవసారి నిర్వహిస్తున్న కళ్యాణమహోత్సవం వేడుకలకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్నట్లు తెలియచేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

## ఎంపీ వేమిరెడ్డికి గిరిధర్ రెడ్డి ఆహ్వానం



**నెల్లూరు రూరల్, మే 11, ప్రభాతవార్త** మే 15న నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మాగుంట లేఔట్‌లోని ఆయన నివాసంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కలిసి కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి తన వంతుగా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం వారు పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

## ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యముగా భద్రతా చర్యలు

### - జిల్లా వ్యాప్తంగా తనిఖీలు - జిల్లా యస్‌పి జి. కృష్ణకాంత్



నెల్లూరు క్రైమ్, మే 11, ప్రభాతవార్త : ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్లు, బస్టాండులు ఇతర జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ప్రయాణికుల గుర్తింపు కార్డులు, ప్రయాణం గమ్యం, ఉద్దేశ్యం, లగేజీలు, బ్యాగులు, ఇతర వస్తువులను క్షుణ్ణంగా తనిఖీలుచేశారు.అనుమానాస్పద వ్యక్తుల చొరబాటును నిరోధించడం, మద్యం, గంజాయి, డ్రగ్స్, పేలుడు పదార్థాల అక్రమ రవాణాను అడ్డుకోవడం, శాంతిభద్రతలకు ముప్పుగా మారే అ సాంఘిక శక్తులను గుర్తించటమే లక్ష్యంగా తనిఖీలు చేపట్టినట్లు ఎస్పి స్పష్టం చేశారు. తనిఖీలను ప్రత్యేక బలగాలు, స్థానిక పోలీసు బలగాలు, బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు జరిగాయి. స్థానికంగా అనుమానా స్పదంగా ఉన్న బ్యాగులు, ప్యాకెట్లు, పరికరాలను సిబ్బంది తాకకూడదని, వెంటనే పోలీసులకు లేదా బాంబ్ స్క్వాడ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ముఖ్య ప్రాంతాలలో డ్రోన్స్‌ను వినియోగించి, నిఘా పెట్టామని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు ప్రజలందరూ సహకరించాలని ఎస్పీ సూచించారు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజల రక్షణకు దృఢమైన ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్ నిఘాను ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను నివారించే ప్రయత్నం చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## అసుపత్రిలో బాలింత మృతి

### - అసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

నెల్లూరు క్రైమ్, మే 11, ప్రభాతవార్త : అల్లూరు మండలానికి చెందిన ఓ మహిళ కాన్పు నిమిత్తం స్థానంలో పొగతోటలోని ఒక ఆసుపత్రిలో చేరారు. ఆదివారం ఒక చిన్నారికి జన్మనిచ్చిన సదరు మహిళ వెంటనే కోమాలోకి వెళ్ళిపోయారు. మహిళను మరో ఆసుపత్రికి హుటాహుటిన తరలించగా పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు తెలియజేశారు. కాన్పు సమయంలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దారుణం చోటుచేసుకుందని భావించిన మృతురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. సమాచరం అందుకున్న చిన్న బజార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

# కూటమి ప్రభుత్వ పాలన కీచక పర్వాన్ని తలపిస్తున్నది

### ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 11, ప్రభాతవార్త** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్ వైఎస్ఆర్సిపి మహిళా నేతలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ మంత్రి విడుదల రజిని, దళిత మహిళ ఎంపీటీసీ కల్పన పట్ల.. పోలీసులు వ్యవహరించిన తీరు, సభ్య సమాజం తలదించుకునేలా ఉందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. భారత దేశంలో మహిళలకు ఎంతో గౌరవం ఇచ్చి, వారిని అన్నింట ముందు ప్రోత్సహిస్తుంటే.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం మహిళల పట్ల కర్కశంగా, అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నేతల కల్లల్లో ఆనందం కోసం పోలీసులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని, పోలీస్‌లు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, లోకేష్, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, వారు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. మహిళ పట్ల తెలుగుదేశం పార్టీ వ్యవహరించిన తీరును.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ చర్యకు కచ్చితంగా ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 11 నెలలుగా కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అరాచక పాలనను కొనసాగిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలు గాలికొదిలేసి అవినీతి అక్రమాలే, ధ్యేయంగా తెలుగు తమ్ముళ్లు చెల్లరేగిపోతున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతునొక్కేలా వారిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనయిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈనెల 9, 10వ తేదీల్లో జరిగిన వరుస ఘటనలు చూస్తే, ఈ ప్రభుత్వం మహిళలపై చేస్తున్న దుర్మార్గాలు ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. నిన్నటి రోజున మాజీ మంత్రి విడుదల రజిని పి ఏ అరెస్టులో భాగంగా, రజిని పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఒక మాజీ మంత్రిగా

బిసి మహిళ అయిన విడుదల రజినికి తన పిఏను ఎందుకు అరెస్టు చేస్తున్నారని, పోలీసులను అడిగే హక్కు లేదా అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు పోలీసులు సమాధానం చెప్పాల్సింది పోయి, మాజీ మంత్రి అయిన విడుదల రజినిని అవసరం అయితే నిన్ను కూడా అరెస్టు చేస్తాం అంటూ ఏకవచనంతో మాట్లాడుతూ ఆమె పట్ల అత్యంత అగౌరవంగా ప్రవర్తిస్తూ ఆమెపై దాడికి దిగిన విధానం చూస్తుంటే, ఈ రాష్ట్రంలో ప్రజలకు ప్రధానంగా మహిళకులకు రక్షణ ఉందా అన్న ప్రశ్న ప్రతి ఒక్క మహిళలో కలుగుతుందన్నారు. అలాగే ఈ నెల 9వ తేదీ జరిగిన ఘటన గుంటూరు జిల్లా కంతేరు ఎంపీటీసీ దళిత మహిళ అయినటువంటి కల్పన పట్ల స్థానిక సీఐ ప్రవర్తించిన తీరు, యావత్ మహిళ లోకాన్నే కించపరిచే విధంగా ఉందన్నారు. ఎంపీటీసీ కల్పన కుమారుడిపై కొంతమంది కూటమి నేతలు దాడి చేస్తే దీనిపై కల్పన వారి వద్దకు వెళ్ళి ఇదేంటని ప్రశ్నించినందుకు ఆమె పై కూడా దాడి చేసి గాయపరిచారు . తమ కుమారుడు పై దాడిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుగా నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా కల్పన ఇచ్చిన ఫిర్యాదును పక్కనపెట్టి దాడి చేసిన కూటమి నేతలు ఇచ్చిన ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని, కల్పనని అర్ధరాత్రి అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. రాత్రి సమయంలో 3:30 నిమిషాలకు పోలీసులు కల్పన ఇంటికి వెళ్లి కల్పనని అరెస్టు చేస్తున్నామని చెప్పగా రాత్రి సమయంలో కల్పన నైటీలో ఉండగా చీర మార్చుకుంటాను అని చెప్పిన వినకుండా పోలీసులు జీపులో ఒక జంతువుని లాక్కొచ్చినట్లు తీసుకువచ్చి ఎక్కించారని, ఇంత దుర్మార్గం ఎక్కడైనా ఉంటుందా అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి కల్పన తల్లి మా బిడ్డకు కనీసం చీర కట్టుకునే అవకాశం అయినా ఇవ్వండి అని చెప్పినా వినలేదు. ఇక ఆమె చేసేది లేక ఇంట్లో నుంచి చీర తీసుకొని బయటకు వస్తే, పోలీసులు ఆ చీర ఇలా ఇవ్వు మేము జీపులో కడతాము అని మగ పోలీసులు మాట్లాడటం మహిళ లోకానే అవమానించే విధంగా వారి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇలా తెలుగుదేశం పార్టీ పాలనలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత జుపుక్సా కరమన్నారు. ఒక బీసీ మహిళ, దళిత మహిళల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఈ రోజు మహిళ లోకం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మాజీ మంత్రి విడుదల రజిని పట్ల, అలాగే కంతేరు ఎంపీటీసీ దళిత మహిళ కల్పన పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును వీడియో ప్రింటేషన్ ద్వారా పాత్రికేయలకు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. మహిళలను అవమానించిన ఏ ప్రభుత్వం ఎక్కువకాలం అధికారంలో లేదని, ఎన్నికల్లో ఆ పార్టీకి తీవ్ర పరాభవాన్ని ప్రజలు రుచి చూపించిన విషయం మనమంతా చూసామని తెలుగుదేశం పార్టీకి కూడా రాబోయే రోజుల్లో అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఒకపక్క భారతదేశంలో ఆపరేషన్ సింధూర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ముష్కరులను మట్టు పెడుతుంటే భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే మరోపక్క ఆంధ్రప్రదేశ్‌లో మహిళలను అగౌరవపరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పిందని, ప్రతిపక్ష నేతలు, కార్యకర్తల విషయంలో పోలీసులు ఇస్టారీతిన వ్యవహరిస్తూ, వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ, కక్ష్య సాధింపు చర్యలకు దిగతూ, అధికారి పార్టీ నేతలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో లిక్కర్, గంజాయి, డ్రగ్స్ విపరీతంగా దొరుకుతుండడంతో రాష్ట్రంలో నిమిషానికో హత్య చోటు చేసుకుంటూ, సగటు మనిషికి భద్రత కరువైందని అన్నారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ మహిళల పట్ల వ్యవహరించిన తీరుకు నిరసనగా మహిళలందరూ తీవ్ర నిరసన తెలియజేస్తున్నార న్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ మహిళల పట్ల ఇలాగే వ్యవహరిస్తే మహిళలే రోడ్డు మీదకు వచ్చి తిరుగుబాటు చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి సునంద, కార్పొరేటర్ కామాక్షి దేవి, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుఆశ్రిత్‌రెడ్డి, 11వడివిజన్ ఇంచార్జ్ మహేష్ యాదవ్, మహిళానేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మలకు ప్రతిరూపం - నర్సమ్మలు

### నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** ప్రాణప్రాయ స్థితిలో ఉన్న అభాగ్యులను అత్యవసర విభాగంలో అమ్మల ఆదుకొని సేవలు చేస్తారు నర్సులు మనస్సు నిండుగా కల్లకపటం లేకుండా మనోధైర్యాన్ని అందిస్తారు. ఎంతటి రోగాన్ని అయిన సరే నయం చేస్తారు. వ్యాధి నయం చేసేందుకు వైద్యులు ఇచ్చిన మందులు ఒక ఎత్తు అయితే మంచి మాటలతో రోగులకు దగ్గరై సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేస్తారు నర్సులు. మదర్‌థెరిస్సాకు ప్రతిరూపం వారే. సేవ పరమావధిగా చేరేందుకు అనేక మంది మహిళలు ఆసక్తి చూపుతున్నారు. కొందరు సేవ తత్తపరతను పెంపొందించుకొనేందుకు విధుల్లో చేరితే మరి కొందరు మథర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని ఈ విభాగంలోనికి వస్తున్నారు. రోగులకు సేవ చేయడం దేవుడు వరంలా భావిస్తున్నారు. అమ్మలా ఆత్మీయతను పంచుతూ తోడు ఉండి ఆరోగ్య మెరుగుకు సేవలందిస్తారు. అందుకే నర్సులను రోగులు దేవుళ్ళుగా భావిస్తుంటారు. ఇటీవల కరోనా కాలంలో నర్సులు చేసిన సేవలు వెలకట్టలేనివి. తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వారు చూపిన చొరవ సమాజంలో ఆదర్శప్రాయంగా నిలిచిపోయింది.

**సేవ చేయాలనే ఆలోచనతో : బి. సుమతి**



రోగులకు సేవ చేయడంలో ఒక పరమావధిగా భావించి ఈ వృత్తినే ఎంచుకొన్నాను. ఎలాగైనా నర్సు ఉద్యోగం సాధించాలనిఅనుకొనిఈ విభాగంలో సేవలు చేస్తున్నారు.ఈ విధమైన సేవలు చేయడంనాకుఎంతోసంతృప్తి నిచ్చింది.

**అమ్మ సేవలను చూసి ఆకర్షణితులయ్యాను: టి. ప్రసూనలత హెడ్‌నర్సు**



నర్సులు వేసుకొనే తెల్లటి దుస్తులు వారుచేస్తున్న సేవల్ని చూసి ప్రత్యేకంగా ఆకర్షిణితుల య్యా యనీ వారు చేస్తున్న సేవలు చూసి చలించిపోయి వైద్యపరంగా సేవలు అందించాలని ఈ వృత్తిలోకి వచ్చాను.

**సేవలు సంతృప్తికరం : జయలక్ష్మి**



కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎంతో మందికి వైద్య సేవలు అందించిన తృప్తి ఎప్పుడు తమ వెంటఉంది. ఎనాడు కూడా రోగులకు సేవ చేసే సమయంలో ఇబ్బంది పడిన దాఖ లాలు లేవు. ఈ సేవ తమకు భగవంతుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నాను.

**సేవ భావం నిస్వార్థ సేవలు : డాక్టర్ లీలావతి, సూపరింటెండెంట్**



అమ్మలకు ప్రతిరూపం నర్సమ్మలు అని సేవాభావం నిస్వార్థంగా విధులు చేస్తూ జబ్బును మటుమాయం చేస్తారని వారే నర్సమ్మలు అనిడాక్టర్ లీలావతి, తెలిపారు. మనస్సు నిండుగా కల్లాకపటం లేకుండా రోగులకు మనోధైర్యం ఇవ్వడంలో వారు చూపిస్తున్న పాత్రస్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. కరోనా సమయంలో వారు చేసినసేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు.

**ఫ్లారెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా : ఎల్. సింధూర**



ఫ్లారెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకొని రోగులకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ వృత్తినే ఎంచుకొన్నాను. ఎప్పుడు కూడా ఈ వృత్తిలో ఇబ్బందులు ఎదురైన దాఖలాలు లేవు. ఈ వృత్తి తనకు మానసిక సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుండి 20వ తేదీ వరకు నిర్వహణ
- ఉదయం ఫస్టియర్‌కు మధ్యాహ్నం సెకండియర్‌కు
- హాజరుకానున్న 24,835 మంది విద్యార్థులు
- 65 కేంద్రాల్లో జరగనున్న పరీక్షలు




**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త-విద్య** జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి టి.వరప్రసాద్‌రావు తెలిపారు. ఆదివారం నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్‌పేటలో ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈపరీక్షలు ఈనెల 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు 65 పరీక్షా కేంద్రాల్లో, ద్వితీయ సంవత్సరం పరీక్షలు 29 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్‌కు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ ఇయర్‌కు పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి సంవత్సరంకు సంబంధించి 21068 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, ఇందులో 20,681 మంది జనరల్ విద్యార్థులు కాగా, 387 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారన్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంకు సంబంధించి 3,767 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ఇందులో 3,530 మంది జనరల్ విద్యార్థులు కాగా 237 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలతో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్‌రావు అధ్యక్షతన సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశంను ఏర్పాటు చేశారు. అదే విధంగా చీఫ్ సూపరింటెండెంట్, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు సమావేశంలో పరీక్షా కేంద్రాల్లో కావాల్సిన తాగునీరు, ఫర్నీచర్, టాయిలెట్లు, ఇతర కనీస సౌకర్యాల గురించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు పరీక్షా సామాగ్రిని ఇప్పటికే తరలించడం జరిగిందని తెలిపారు.

**జిల్లాలో 12 సమస్యాత్మక కేంద్రాల గుర్తింపుః** పరీక్షలకు సంబంధించి జిల్లాలో 12 సమస్యాత్మక కేంద్రాలనుగుర్తించడం జరిగిందని ఆర్ఐఓ వరప్రసాదరావు తెలిపారు. అదే విధంగా జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ(డీఈసీ), సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షల పర్యవేక్షణ కోసం 3 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 3 సిట్టింగ్‌స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ పరీక్షలకు సంబంధించిన సమాచారం కోసం ఆర్ఐఓ కార్యాలయంలో 0861- 2320312 ని సంప్రదించే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం, కేంద్రాల పరిసరాల్లో జెరాక్స్ షాపులను పరీక్షా సమయాల్లో విధించడం, కేంద్రాల పరిసరాల్లో జెరాక్స్ షాపులను పరీక్షా సమయాల్లో మూసి వేయడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో కనీస వసతులతో పాటు మెడికల్ సిబ్బందిని కూడా కేటాయించడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా పరీక్షలను నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఆర్ఐఓ తెలిపారు.

## గ్రామ స్థాయినుండి టిడిపి బలోపేతం ఎమ్మెల్యే



సీతారామపురం మే 11 ప్రభాతవార్త గ్రామస్థాయి నుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి గ్రామ కమీటిలు ఎంతగానో దోహదపడతాయని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కున్నారు.ఆదివారం టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ఘన స్వాగతం పలికారు.అనంతరం మండలంలోని పలు పంచాయితీలలో టిడిపి గ్రామ సభలు నిర్వహించారు. అనంతరం అయ్యవారిపల్లికి చెందిన 50 మంది వైసిపి కార్యకర్తలను పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఆయా గ్రామాలకు చెందిన నాయకుల సమక్షంలో అందర్ని సమన్వయం చేసుకుంటు గ్రామ కమీటిలను ఎంపిక చేశారు. ఉదయం నుండి సాయింత్రం వరకు అలుపెరగకుండా గ్రామ కమీటిల ఎంపిక ప్రక్రియలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిమగ్రమయ్యారు.గ్రామ కమీటిల నియామకంలో ప్రతి ఒక్కరికి సమాన విలువలను పాటిస్తు సమన్యాయం చేస్తు యువత,మహిళలకు ప్రాధాన్యత ఇస్తు కమీటిలను ఎన్నుకోవడం గమనార్హం. ఆయా గ్రామాలలోకి ప్రవేశిస్తున్న సమయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి స్దానిక ప్రజల నుండి ఘన స్వాగతాలు పలికారు.అనంతరం ఆయా గ్రామాలలో ని ప్రజల వద్ద సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. సీతారామపురం మండలంలో గతంలో కంటే భిన్నంగా మెరుగైన పద్దతిలో గ్రామ కమీటిలు ఏర్పాటు చేసి గ్రామాలనే కాకుండా పార్టీని మరింత అభివృద్ధి పరిచేలా చర్యలు చేపట్టామని అన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తు కమీటిలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కడప జిల్లాలో మే నెల 27,28,29 తేదిలలో జరిగే మహానాడు నాటికి గ్రామ కమీటిలు మండల కమీటిలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోమాతను పూజించండి- భక్తితో ఆరాదించండి



కోవూరు మే 11 ప్రభాతవార్త గోవులను పూజించడమే కాకుండా ప్రజల్లో భక్తి భావం మరింత పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉడిపి ఆడమూరు పీఠాదిపతి ఈసా ప్రియా తీర్ధ స్వామీజి తెలిపారు. 300 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసి ఆదివారం రాత్రి కోవూరు పట్టణంలో స్వామీజి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆయనకు మేళ తాళాలతో మంగళవాయిద్యాల నడుమ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన శాంతినగర్‌లో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న పోలేరమ్మ తల్లి దేవస్దానం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం శాంతినగర్‌లో పబ్బారెడ్డి మల్లికార్జునరెడ్డి నిర్వహిస్తున్న గోశాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు సుభాష్ సేవా సంఘం అద్యక్షులు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి, భారతీయ జనతాపార్టీ అద్యక్షులు పోలిశెట్టి సుబ్బారావు ధర్మసిందు నిర్వాకులు ధన్విశ్రీనివాసులు పెద్దఎత్తున స్వాగతించారు. పడుగుపాడు సహకారసొసైటీలో రైతులకు ప్రత్యేకంగా చర్చించారు. దేశమంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయనప్రార్థించారు రైతు నేతలు రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, విజయసాయిరెడ్డి, సత్యనారాయణరెడ్డి ,కృష్ణారెడ్డి, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సదరన్ చర్చిలో ఆత్మీయంగా మదర్స్‌డే వేడుకలు



**కావలిరూరల్, మే11 ప్రభాతవార్త** కావలి కచ్చేరిమిట్టలోని ది సదరన్ తెలుగు బాప్టిస్టు చర్చిలో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మదర్స్‌డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చర్చిలోని స్త్రీల స మాజం భక్తిగీతాలు ఆలపించి సభికులను అలరింపచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా జియస్‌టి కమీషనర్ డాక్టర్ ఉషాకిరణ్‌రాయ్ పాల్గొని బైబిల్ గ్రంథంలో ఉన్న మదర్స్ గురించి, వారి ప్రాముఖ్యత గురించి వివరించి అనంతరం వారికి మదర్స్‌డే శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఛైర్మన్ పాడేటి థామస్, కార్యదర్శి పి.భరత్‌కుమార్, కోశాధికారి పి.రాజశేఖర్, స్త్రీల సమాజం ఛైర్మన్ డి.అనంతలక్ష్మి, కమిటి సభ్యులు పాల్గొని సంఘస్త్రీలను ఘనంగా సత్కరించడం జరిగింది. ప్రత్యేకప్రార్ధనలు సంఘ పాస్టర్ పి.శామ్యూల్‌వరప్రసాద్ ద్వారా జరిగాయి.

## సంయుక్త కార్యాలయంలో పలు సేవాకార్యక్రమాలు



**కావలిరూరల్, మే11 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయం నందు ఆదివారం అరగల జోశ్విక్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు అరగల ఉదయ్‌భాస్కర్, చంద్రకళ దంపతులు షేక్.కౌసర్ అనే నిరుపేద మహిళలకు ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్‌ను బహుకరించడంజరిగింది. గత మూడు నెలలుగా సంస్థ సభ్యులందరి సహకారంతో ఉచిత కుట్టుశిక్షణ నేర్చుకుంటున్న మహిళలకు సర్టిఫికెట్స్‌ను అందచేయడం జరిగింది. సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, పిల్లల పేర్లనందు పోస్టాఫీసుల్లో ప్రతినెలా వెయ్యిరూపాయలు జమచేస్తున్న పాస్‌పుస్తకాలను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా నిరుపేద మహిళలకు స్వయం ఉపాధినిమిత్తం కుట్టుమిషన్‌ను బహుకరించిన దాతలు ఉదయ్‌భాస్కర్, చంద్రకళ దంపతులను అభినందించడం జరిగింది. వారి కుమారుడు జోశ్విక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. సంయుక్త సేవాసంస్థ సభ్యులందరి సహకారంతో మూడు నెలలపాటు సంస్థ కార్యాలయంలో కుట్టుశిక్షణ నేర్చుకుని సర్టిఫికెట్స్ తీసుకువెళుతున్న మహిళలకు శుభాకాంక్షలు తెలియచేశారు. సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు ప్రతినెలా నిత్యావసర వస్తువులు అందచేస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కుట్టుమిషన్ వితరణ చేసిన దాతలు అరగల ఉదయ్‌భాస్కర్, చంద్రకళ, జోశ్విక్, తోషిక్, అరగల బుజ్జమ్మ, సంస్థ సభ్యులు ఎం.అజిత్‌బాబు, ఎంవియస్ ప్రసాదరావు, షేక్.ఖాదర్‌బాష, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, సంయుక్త సేవాసంస్థ అద్యక్షులు గంగపట్నం సురేంద్ర, కుట్టుశిక్షణ ట్రైనర్ షేక్.ఆయేషా, జ్యోతి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్ధులకు భోజనం ప్యాకెట్లు వితరణ



**కావలిరూరల్, మే11ప్రభాతవార్త** కావలి వెంగళరావు నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యా ర్థులకు కావలి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కందికట్టు నారాయణ వారి తల్లి కీర్తిశేషులు కందికట్టు హైమావతమ్మ 50వ వర్ధంతి సందర్భంగా ఆదివారం భోజనం పం పిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యా ర్థులకు భోజనం ఏర్పాటు వితరణ చేయించిన దాత కందికట్టు నారాయణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఆయన తల్లి కీర్తిశేషులు కందికట్టు హైమావతమ్మ పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్ధిస్తున్నామన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం : లైబ్రేరియన్ నిరూప



**విడవలూరు, మే 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం గ్రంథాలయ లైబ్రేరియన్ నిరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీతి కథలు, పుస్తక సమీక్ష తదితర వాటిపై వివరించి అవగాహన తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చదువులు చదివి గ్రంథాలయంలో ఉన్న పుస్తక వాటిపై జ్ఞానం పొంది మంచి భవిష్యత్తు పొందాలని ఆమె తెలియజేశారు.

## మహంకాళి రూపంలో అంకమ్మ తల్లి



విడవలూరు, మే 11, ప్రభాతవార్త: మండల కేంద్రంలో వెలసియున్న గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం అర్చకులు కొర్నగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం అభిషేకం, కుంకుమ అర్చన చేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. రాత్రి పూల అలంకరణ, పల్లకి సేవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉదయ కర్తలుగా భక్తులు వ్యవహరించారు.

## గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.9లక్షలు తీసుకొని పరారైన నరేంద్ర

### - పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు సుల్తాన్ హమీద్

దగదర్తి, మే 11, ప్రభాతవార్త మండల కేంద్రమైన దగదర్తి గ్రామానికి చెందిన కత్తి నరేంద్ర గవర్నమెంట్ ఉద్యోగం ఇస్తానంటూ వెలుపోదుగు గ్రామానికి చెందిన సుల్తాన్ హమీద్ అనే వ్యక్తి దగ్గర రూ.9లక్షలు తీసుకొని ఊరు నుంచి పరార్ అయిపోయాడు. కత్తి నరేంద్ర ఎంఈఓ ఆఫీసులో పని చేస్తున్నాడు. అది ఆధారంగా తీసుకుని చాలా మందిని మోసం చేశాడని చెబుతున్నారు. సుల్తాన్ హమీద్ కార్పెంటర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఉద్యోగం ఇస్తానని ఆశ చూపించడంతో అతనికి ఆధారంగా ఉన్న పొలాన్ని అమ్మేసి డబ్బులు ఇచ్చాను అని చెబుతున్నాడు. డబ్బు తీసుకొని ఊరి నుంచి పరార్ అయిపోయాడు. బాధితుడు దగదర్తి పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టగా ఎస్సై జంపాని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## హనుమంత సేవలో దర్శనమిచ్చిన కోదండరాముడు



కోవూరు, మే 11 ప్రభాతవార్త : స్థానిక గాంధీ పార్కు సెంట ర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదం డరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆది వారం రాత్రి స్వామివారు హ నుమంత సేవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరిం చారు. ఈ కార్యక్రమానికి ఉభ యకర్తలుగా దివంగత తోట కూర శేషమ్మ నిర్దిష్ట ధర్మాదాయం నుంచి కోవూరు బలిజ సంఘం ఆధ్వర్యంలో కనులపండువగా నిర్వహించారు. అనంతరం స్వామివారు కోవూరు పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా



పెద్ద ఎత్తున ప్రసాద వితరణ కార్యక్ర మాన్ని చేప ట్టారు. ఈ కార్య క్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సం ఖ్య లో పాల్గొన్నారు.

## భావితరాలకు తినటానికి బియ్యం దొరికేనా



**తోటపల్లిగూడూరు, మే 11, ప్రభాతవార్త** రాబోయే కాలంలో ప్రస్తుతం నడుస్తున్న జనరేషన్ వదిలేస్తే ఇంకా రాబోయే భావితరాల ప్రజలు తినేందుకు అన్నం కూడా దొరికే పరిస్థితి ఉండకపోవచ్చని కొంత మంది చర్చించుకుంటున్నారు ఇప్పుడు వివరాల్లోకి వెళదాం.. మన నెల్లూరు జిల్లా పాడి పంటలకు ప్రసిద్దమైన జిల్లా దేశంలో ఎవరు మాట్లాడుకున్న మన నెల్లూరు జిల్లా గురించే ప్రత్యేకించి మాట్లాడుకుంటూ ఉంటారు. ప్రధానంగా నెల్లూరు జిల్లాలో వరి పంటలు ఎక్కువగా పండిస్తూ ఉంటారు. నెల్లూరు జిల్లాలో పండిన వరి ధాన్యాన్ని ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేసుకునే వారు. అయితే రాను రాను పంట పొలాలు కాస్త రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయి అనే విమర్శ వినిపిస్తుంది. 1982 నుంచి ఆంధ్రప్రదేశ్ సుమారు 2000 సంవత్సరం వరకు పాడి పంటల పరిశ్రమలలో మొదటి స్థానంలో ఉండి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ వరి ధాన్యం పండించడంలో నెంబర్ వన్ గా నిలిచింది. అయితే కాలక్రమేనా పచ్చటి పంట పొలాలన్నీ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల చేతుల్లోకి వెళ్లిపోవడం ఆ పొలాలను చదును చేసి ప్లాట్ల రూపంలో అమ్ముకోవడం పరిపాటిగా మారిపోయింది. కొంత మంది వ్యవసాయ కార్మికులు రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం దొరికే పరిస్థితి ఉండకపోవచ్చని పెద్దగా చర్చించుకుంటున్నారు. దేశంలోని వ్యవసాయం చేస్తూ వరి పంటను పండించడంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండేదని, ఆ పరిస్థితి ఇప్పుడు లేకుండా పోయిందని విశ్లేషకులు చెబుతున్నారు. వరి ధాన్యం పండించడంలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉంటే ఇప్పుడు ఆరో స్థానానికి పడిపోవడం చాలా బాధాకరమని కొంత మంది విమర్శిస్తున్నారు. గతంలో ఎక్కడో పదో స్థానంలోనూ 12 స్థానంలోనూ ఉన్న మహారాష్ట్ర ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఒకటి, రెండు, మూడు ప్లేసులకు రావడం చాలా బాధకలిగిస్తుందని కొంత మంది చెబుతున్నారు. ఉదాహరణకు నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గంలోని ఉన్న తోటపల్లిగూడూరు మండలంలో అధికారికంగా అనధికారికంగా పచ్చటి పొలాలను నాశనం చేసి రియల్ ఎస్టేట్ పేరుతో ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారని వాటిని నివారించడంలో రాజకీయ పార్టీలు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని చర్చ లేకపోలేదు. పచ్చటి పొలాలు చదును చేసి ఇళ్ల ప్లాట్లు వేసి అమ్ముకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కోట్లు గడిస్తున్నారు. అయితే రాబోయే రోజుల్లో ఈ రియల్ ఎస్టేట్ వల్ల తీవ్ర నష్టం జరిగి ప్రజలకు తినడానికి తిండి కూడా లేకుండా పోయే పరిస్థితి వస్తుందని ఎవరు గ్రహించలేక పోతున్నారు. ఉదాహరణకు తోటపల్లిగూడూరు మండలంలో పచ్చటి పొలాలలో పుట్టగొడుగుల్లాగా లేఅవుట్లు వెలుస్తూ ఉన్నాయి. అందులో కొన్ని సంబంధిత అధికారుల వద్ద నుంచి పర్మిషన్లు తీసుకొని వేస్తుంటే మరికొందరు ఎటువంటి సమాచారం అధికారులకు ఇవ్వకుండా వారు సొంతంగానే రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తుండడం గమనార్హం. ఒక ఎకరాలో ప్లాట్లు చేసి అమ్మాలి అంటే సాగు భూమిని ఎమ్మార్వో ద్వారా కన్వర్షన్ చేసుకుని ఎమ్మార్వో పర్మిషన్తో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలి, అలాంటి నిబంధనలు ఏమి పాటించకుండా పచ్చటి పొలాలను చదును చేసి ప్లాట్ల రూపంలో వేసుకుంటూ ఉన్నారు. వ్యాపారం చేసుకోవడంలో తప్పులేదు కానీ పంటలు పండే పచ్చటి పొలాలకు లేఅవుట్ల పర్మిషన్లు ఇవ్వకుండా అధికారులు నివారిస్తే కొంత వరకైనా ధాన్యం పండించుకునే అవకాశం ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదీ ఏమైనా ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రాబోయే రోజుల్లో బియ్యం కూడా దొరికే పరిస్థితి లేకుండా పోయే పరిస్థితి ఉత్పన్నమవుతుందని విశ్లేషకులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి సాగుభూమిని సాగుకే ఉపయోగపడే విధంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం

### - ఈనెల 20వ తేదీలోగా నమోదు చేయండి

### - అర్హులైన రైతులకు రూ.20,000 ఆర్థిక సాయం



**వింజమూరు, మే 11, ప్రభాతవార్త** అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు రూ.20వేలు ఆర్థిక సాయం అందజేయనుందని వింజమూరు మండల వ్యవసాయ అధికారి శివ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే పీఎం కిసాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.6వేలను మూడు విడతల్లో జమ చేసింది. మిగిలిన రూ.14వేలను రాష్ట్ర కూటమి ప్రభుత్వం కూడా మూడు విడతల్లో చెల్లించనుంది. ఈ ఖరీఫ్ సీజన్‌కు ముందే ఈ మొత్తం రైతులకు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని అన్నారు.

**పథకం వర్తించని వారు:** ఈ పథకం కింద ప్రజా ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులు,ఆదాయ పన్ను చెల్లించే వారు అర్హులుగా పరిగణించబడరు.

పరిశీలన ప్రక్రియ: జిల్లా స్థాయిలో వెబ్‌ల్యాండ్ వివరాలు పరిశీలించిన తర్వాత వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారు. ఆధార్ ఆధారంగా అనర్హులను గుర్తించి తొలగించి, తుది జాబితాను రైతు సేవా కేంద్రాలకు పంపిస్తారు. ఎంపిక ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ అధికారుల లాగిన్లకు వెబ్ ల్యాండ్ డేటాను అందజేశారు. అందులో రైతుపేరు, భూమి వివరాలు, సర్వే నెంబర్లు వంటి సమాచారాన్ని సమీక్షించనున్నారు. తప్పులుంటే సరిచేసి, అనర్హులను జాబితా నుండి తొలగిస్తారు.

**ఈనెల 20వ తేదీలోగా నమోదు తప్పనిసరి:** అర్హులైన రైతులు తమ వివరాలను నిక్షిప్తంగా రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి. ఖరీఫ్ పెట్టుబడి సహాయాన్ని అందుకునేందుకు ఈ నెల 20 లోగా నమోదు చేసుకోవాలని వింజమూరు వ్యవసాయాధికారి శివ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

**ముఖ్య సూచన:** ఈ పథకం ద్వారా అర్హత గల రైతులకు నేరుగా ఆర్థిక లబ్ది లభించనుంది. కావున ఎవరి పేరు తుది జాబితాలో ఉంటుందో చూసుకుని, సంబంధిత సేవా కేంద్రాల్లో వెంటనే నమోదు చేయాలని ఆయన కోరారు.

## విఘ్నేశ్వరుని చెంత టీడీపీ మండల కన్వీనర్ ప్రమాణం



**బిట్రగుంట మే 11 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో ఆదివారం మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు బోగోలు శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో తనపై మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యాదవ్ చేసిన వ్యక్తిగత ఆరోపణలు ఖండిస్తూ ఆరోపణలన్నీ అసత్య దూరమని ప్రమాణం చేశారు. ఇటీవల కావలి లో అమృత పథకం పైలాన్ కూల్చివేత సంఘటన కు సంబంధించి నిందితులను అరెస్ట్ చేయడం లో ఎంఎల్ఏ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రమేయం ఉందని వైసీపీ నేతలు ఆరోపణలు చేయడంతో దానిని ఖండిస్తూ బోగోలు లో టీడీపీ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం తెలిసిందే. దీనిపైన వైసీపీ నేతలు తిరిగి టీడీపీ నేతలపైన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎదురు దాడికి దిగుతూ టీడీపీ మండల కన్వీనర్ నాగేశ్వరావు పైన వ్యక్తిగత ఆరోపణలు చేశారు. దీంతో ఆరోపణలు సవాలుగా తీసుకొని వాటిని ఖండిస్తూ టీడీపీ నేతల సమక్షంలో అయన విఘ్నేశ్వరస్వామి ప్రమాణం చేశారు. వ్యక్తిగత ఆరోపణలకు స్వస్తి పలకాలని, ప్రశాంతంగా ఉన్న బోగోలు మండలాన్ని కలుషితం చేయవద్దని వైసీపీ నేతలకు హితవు పలికారు. ఆయన వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్ బాబు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, నేతలు కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, యన్నాబత్తిన వెంకటేశ్వర్లు,రావి. విజయకుమార్, పైడి. హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో మదర్స్ డే వేడుకలు



**బిట్రగుంట మే 11 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం లో ఆదరణకేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు భవాని ల ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా సింహాద్రి రావు మాట్లాడుతూ ఆదరణ కేంద్రం లో ఆశ్రయం పొందుతున్న పెద్దవాళ్లు అందరూ అనాథలు కారని మా తల్లిదండ్రులతో సమానమని అటువంటి వారిని ఈ రోజు సన్మానించడం మా పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నామన్నారు తల్లి ఎప్పుడూ అనాథ కాదని సమాజంలో ప్రతిఒక్కరూ వృద్దాప్యంలో తన బిడ్డలు లాగ చూసుకొన్నప్పుడే తల్లి రుణం తీర్చుకున్నట్లని పిల్లలందరిని తల్లి బాద్యతగా ప్రేమతో ఎలా పెంచుతుందో పిల్లలు పెద్దవారైన తరువాత తల్లిదండ్రుల ను విస్మరించడం బావ్యంకాదన్నారు భవాని అన్నంగి బలరామయ్య తదితరులు పోల్గొన్నారు.

## గబ్బిలాలతో గలగల అంటున్న ఓ గ్రామం



**తోటపల్లిగూడూరు, మే 11, ప్రభాతవార్త** గడిచిన 70, 80 సంవత్సరాలుగా ఆ గ్రామంలోని ఓ పురాతన చెట్టు గబ్బిలాలకు నిలయంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. తోటపల్లిగూడూరు సరిహద్దులోని ముత్తుకూరు మండలంలో ఉన్న ముసునూరువారిపాలెం గ్రామంలో వంద సంవత్సరాల క్రితం ఒక రావిచెట్టు వెలసింది. గ్రామస్తుల సమాచారం మేరకు.. 30, 35 సంవత్సరాలు ఆ చెట్టు గ్రామంలోని అందరికి సేద తీరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని వారు తెలిపారు. అయితే చెట్టు వెలసిన 30, 35 సంవత్సరాలు తర్వాత ఒక రెండు మూడు గబ్బిలాలు ఆ చెట్టు మీద వచ్చి వాలేవని, పగటి పూట ఆ చెట్టుపై ఉంటూ రాత్రి పూట ఎటో వెళ్లేవని వాటిని ప్రత్యేకించి మేము గమనిస్తూ ఉండేవాళ్ళమని గ్రామంలోని పెద్దవాళ్లు చెబుతూ ఉన్నారు. రెండు మూడు గబ్బిలాలు పోయి పదుల సంఖ్యలో వచ్చి వాలేవని అవి పెరుగుతూ పెరుగుతూ ఇప్పుడు వందల సంఖ్యలో ఆ చెట్టును స్థావరంగా చేసుకుని ఉంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే 70,80 సంవత్సరాలుగా ఇక్కడే ఈ చెట్టుపైనే జీవిస్తున్న గబ్బిలాలు ఏ ఒక్క కుటుంబానికి చిన్న హాని కూడా తలపెట్టకుండా ఇక్కడి నుంచి బయటకు వెళ్ళుతాయే గాని గ్రామాలలో ఇళ్ల మధ్యలో ఒక్క గబ్బిలం కూడా కనిపించదు. ఈ చెట్టుపైనే పుట్టిన గద్బిలాలు గద్దల వలె గ్రామ శివారులో సందడి చేస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఈ గ్రామం గుండా కొత్తవారు ఎవరైనా ప్రయాణించేప్పుడు ఈ చెట్టు వద్ద ఆగి మరి ఈ గద్బిలాలను చూసి ఫొటోలు వీడియోలు తీసుకొని కొద్దిసేపు గ్రామస్తులతో ఈ గబ్బిలాల విషయం ముచ్చటించి వెళ్తూ ఉంటారని గ్రామస్తులు చెబుతున్నారు. మామూలుగా గబ్బిఆలు రాత్రి పూట ఇళ్ల మధ్యలో లైట్లు వద్ద తిరగడం చూస్తూ ఉంటాం. అయితే మా గ్రామంలో ఈ చెట్టుపై పుట్టిన పిల్ల నుంచి గద్దల వలె సైజు ఉన్న గబ్బిలాలు ఒక్కటి కూడా మా గ్రామం వైపు గాని మా ఇళ్ల మధ్యలోకి కాని రావు కొన్ని సంవత్సరాల నుంచి ఎవరికి ఏ హానీ తలపెట్టకుండా మా గ్రామం బయట ఉన్న ఈ చెట్టుపైనే ఎగురుతూ కిలకిల సౌండ్లు చేస్తూ ఉండడం మేము గద్దల వలె సైజులో ఉన్న ఆ గబ్బిలాలను చూస్తూ అవి ఎగురుతూ ఉంటే అరుపులు వింటూ ఆనందం వ్యక్తం చేస్తూ ఉంటాము, మా ముసునూరువారిపాలెం గ్రామంలో ఉన్న ఈ చెట్టుపై ఎన్నో సంవత్సరాలుగా గబ్బిలాలు జీవిస్తున్నాయి. వీటి వల్ల మా గ్రామం పేరు చుట్టుపక్కల కొన్ని కొన్ని గ్రామాలలో వినిపిస్తూ ఉంటుంది. ఇది మాకు చాలా సంతోషాన్ని కలిగిస్తుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నృసింహ జయంతిన స్వర్ణ గరుడవాహంనంపై నృసింహ స్వామి

పెంచలకోన(రాపూరు),మే11ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా ఆదివారం నృసింహ జయంతి సందర్బంగా రాత్రి స్వా మివారు స్వర్ణ గరుడ వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఇందులో బాగంగా సాయంత్రం స్వామి ఊంజల్ సేవ అనంతరం రాత్రి 11 గంటలకు స్వామి వారిని పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించి స్మర్ణమయ బంగారు కాంతులలో వెలిగిపోత్తున స్వర్ణ గరుడ వాహనంపై వుంచి అర్చక స్వామలు పూజలు నిర్వ హించారు. బాజా,భజంత్రీలు,మంగళవా యిద్యా లు, గిరిజన మేళాల నడుమ భక్తులు గోవింద నమస్మరణల మద్య స్వామి వారికి బంగారు గరుడ వాహన క్షేత్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి క్షేత్రోత్సవం వెంట పెంచలో గోవిందా అంటూ గోవింద నామస్మరణలు చేస్తూ స్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దంపతులు,నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగా సంతోష్ అనూష,బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, సేవా కమిటీ సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్,పలువురు పాలకమండలి సభ్యులు, ఉభయ దాతలు, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ఆలయ ముఖ్య అర్చక స్వామి శశి స్వామి పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు శుభాకాంక్షలు



వింజమూరు, మే 11, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ నెల్లూరు జిల్లా తెలు గుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు అబుల్ అజీజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వింజమూరు పట్టణానికి చెందిన నందమూరి బాలకృష్ణ మండల అధ్యక్షులు షేక్ ష రీఫ్ చంద్ర పడియ గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ యువ నాయకులు వేమూరి దొర స్వామి నాయుడు నెల్లూరులోని అబ్దుల్ అజీజ్ స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ వర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరుకున్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి



**వింజమూరు, మే 11, ప్రభాతవార్త** వింజమూరు మం డలం నల్లగొండ గ్రామంలో నీలగిరి పర్వతంపై వెలసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు స్వామివారి హనుమంత సేవా కార్యక్రమం వైభవంగా జరిగింది. పడమట వీధి వారు ఉభయకర్తలుగా స్వామి వారి పూజా కార్యక్రమాలపై సమర్పించిన పూజా సామా గ్రితో స్వామివారి ప్రత్యేక అభిషేకములు, పూజా కార్యక్రమంలో నిర్వహించారు. తిరుమల వేద పండితులు త నూజ్ విష్ణువర్ధనాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ చార్యుల ఆధ్వర్యంలో వైఖానస ఆగమ శాస్త్ర పద్ధతిలో స్వామివారి పూజా కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా సుగంధ పుష్ప పరిమళ మాలలతో ప్రత్యే కంగా సర్వాంగ సుందరంగా సర్వభూషణాలనుకృతుని చేసి పల్లకిపై హనుమంత వాహనాన్ని అలంకరించి ఉంచగా స్వామివారిని వాహనంపై అధిష్టింపచేశారు. స్వామివారు ప్రసన్న వదనంతో కరుణామయ చూపులతో భక్తులను కటాక్షిస్తూ గ్రామోత్సవాన్ని జరి పించుకున్నారు. భక్తులు నల్లగొండ్ల గ్రామం నుండే కాకుండా పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తు లు స్వామివారి కార్యక్రమాలలో పాల్గొని కనులారా దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎల్‌సీ కొండారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, భక్తులు తదితరులు హాజరయ్యారు.

## చెన్నకేశవస్వామి శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణం సందర్భంగా అన్నప్రసాద వితరణ గావించిన కొండ్లపూడి దంపతులు



ఇందుకూరుపేట, మే 11, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలంలోని నిడిముసలి గ్రామంలో టీటీడీ సహకారంతో నిర్మించిన శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఇందుకూరుపేట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య గోపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ నరసమ్మ, సుధీర్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, ఎండూరు మధు, తలారి వెంకయ్య, గ్రామస్తులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలను పేద ప్రజలకు ఎంతో ఉపయోగం

### - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి



**బుచ్చి మేన 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని రెయిన్‌బో స్కూల్‌లో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ,మోర్ల మురళీ సౌజన్యంతో నారాయణ హాస్పటల్ వరు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వేలకు వేలు ఫీజులు కట్టలేని పేద ప్రజలకోసం కార్పోరేటు హాస్పటల్స్ నెలకొక ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని



ఆమెకోరారు. ఈసంద ర్భంగా ఆమె సైతం వైద్య పరీక్షలు చేయించుకున్నా రు. ఈకా ర్యక్రమంలో నారాయణ సూపర్‌స్పె షాల్టీ డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గోని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, వైస్ చైర్‌పర్సన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీ కాంతమ్మ, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిఫల్ రామకృష్ణా, నాయకులు గుత్తా శ్రీనివాసులు, మైనార్టీనాయకులు సుభాన్, తదితరులు పాల్గోన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

### - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి మే 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని ఎస్‌ఎస్ కళ్యాణ మండపం లో లయన్స్ క్లబ్ నేతృత్వంలో ,విజేత కంటి వైద్యశాల సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిం చారు. ఈ వైద్యశిబిరానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళీ వ్యవహారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు లయన్స్ క్లబ్ వారు పేదలకోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు మందులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం, పాస్టు ప్రెసిడెంట్ దర్శిబాలు , సప్తగిరి వెంకటేశ్వర్లు, డాక్టర్ కామాక్షయ్య, పత్తిపాటి మస్తాన్‌బాబుబ, ట్రెజరర్ సరాబు వెంకటనాగేశ్వరరావు, కృష్ణం సురేష్, సునీల్, తదితరులు పాల్గోన్నారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాని, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, రాచూరు సత్యనారాయణను లయన్స్‌క్లబ్ వారు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.

## 8లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందచేత



**కావలి, మే11 ప్రభాతవార్త** కావలి పట్టణం లోని 26వ వార్డు జనతాపేట సౌత్‌కు చెందిన షేక్. షకీల నోటిక్యాన్సర్‌బారినపడి చికిత్స కొరకు ముందస్తు సహాయం కావల్సిందిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృ ష్ణారెడ్డిని అభ్యర్ధించడం జరిగింది. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధినుండి 8లక్షల రూపాయల ఆర్థికసహాయం (ఎల్‌ఓసి) చెక్కు రావడం జరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి 26వ వార్డు ఇన్‌చార్జి గంగినేని వెంకటేశ్వర్లునాయుడు, ఎల్‌ఓసి చెక్కును కావలి టిడిపి కార్యాలయంలో ఆదివారం వారి కుటుంబసభ్యులకు అందచేయడం జరిగింది. చికిత్సకొరకు సహాయం చేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి వారు ధన్యవాదాలు తెలియచేశారు.

## మీరు మారరా.. మీ తీరు ఇంతేనా



**కోవూరు, మే 11 ప్రభాతవార్త** : కేడీలుగా, రౌడీలుగా , అనుమానితులుగా పోలీస్‌స్టేషన్‌లో నమోదైన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని బుద్ధిగా మలుచుకోవాలని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ అన్నారు. కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనైనా ఇటువంటి కేసుల్లో నిందితులుగా నమోదైన వారు బుద్ధిగా తమ తీరు మార్చుకుని మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. రానున్న రోజుల్లో మంచి ప్రవర్తనతో నడవకపోతే ఇబ్బంది మీకే అని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పోలీసులు, తదితరులు ఉన్నారు.

## పడుగుపాడు వంతెన పనులు పూర్తయ్యేనా..?

### - ప్రమాదాలు తగ్గేనా- ఇదీ మినీ జాతీయ రహదారి దుస్థితి



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** 75 కోట్ల వ్యయంతో స్థానిక వెంకటేశ్వర పురం ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి కోవూరు జాతీయ రహదారి వరకు వెళ్లే రోడ్డు గతంలో ఇరుకుమయంగా ఉండడంతో అప్పటి మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి 75 కోట్లపైగా నిధులు నిర్మాణానికి వ్యయం చేసేలా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి నుంచి పడుగుపాడు వరకు మాత్రమే ఆరు లైన్ల రోడ్డుగా పనులు ఎన్‌హెచ్ అధికారులు చేపట్టారు. అయితే వేగూరు కాలువ సమీపంలో రోడ్డు మధ్యలో ఉన్న వంతెన పనులు రైతులు ఆపివేయడంతో పనులు జరగలేదు. ప్రధానంగా ఈ వేగూరు కాలువ ఎదురుగా రోడ్డు కింద వంతెన నిర్మించకుండా పక్కవైపుగా నిర్మించడంతో రైతులు సంబంధిత పనులు పొందిన కాంట్రాక్టర్, అధికారులతో మాట్లాడి తాత్కాలికంగా పనులు ఆపేశారు. అయితే పనులు పొందిన కాంట్రాక్టర్ ఈ ప్రాంతంలో పనులు చేయక నిర్లక్ష్యంగా వదిలివేయడంతో ఈ ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా అసంపూర్తిగా ఉన్న ఈ వంతెన వద్ద సంబంధిత ఎన్‌హెచ్ అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో దీనికి తోడు ఈ ప్రాంతంలో విద్యుత్ లైట్లు కూడా లేకపోవడంతో తరచుగా ఈ ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విధంగా జరుగుతున్నా సంబంధిత ఎన్‌హెచ్ అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం రానుండడంతో ఈ బ్రిడ్జి పనులు పూర్తి కాక వచ్చే నీరు ఎటు పోతుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవ తీసుకుని వంతెన పనులు పూర్తిచేసేలా దృష్టి సారించకపోతే ప్రమాదాలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఈ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 11 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి వారి దేవ స్థానంలో వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఆదివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, మాజీ దేవస్థాన చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు దంపతులు, దేవస్థాన పున:నిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, రుత్వికులు రాఘవాచార్యులు, నాగేశ్వరరావు, భక్తులు ఉన్నారు.




## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త** మాతృ దినోత్సవ సందర్భంగా గత 14 రోజులుగా చిల్డ్రన్స్ పార్క్ సందు నెల్లూరు సిటీ డొక్కా సీతమ్మ పేరుపై ఉచితంగా మజ్జిగ పంపిణీ కేంద్రం వద్ద జనసేన పార్టీ వీర మహిళ విజయలక్ష్మి గునుకుల ఆధ్వర్యంలో పలువురు మాతృమూర్తులకు సత్కరించి కొంతమంది తల్లులకు ఉచితంగా చీరలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కిషోర్ గునుకుల మాట్లాడుతూ ఎంత బిజీగా ఉన్నప్పటికీ తల్లులను చూసుకోవాల్సిన బాధ్యతను బిడ్డలకు గుర్తు చేస్తూ ఈ రోజు మాతృ దినోత్సవ వేడుకలు జరపడం జరిగిందని గునుకుల కిషోర్ అన్నారు. ఈ రోజు జనసేన పార్టీ వేదికగా పిల్లల కోసమే బతుకుతున్న ఎంతోమంది తల్లులను గుర్తు చేసుకుంటూ పిల్లలు అందరు కూడా ఎంత బిజీగా ఉన్నా మీ తల్లుల్ని పలకరించండి, కలవండి మీ ప్రేమని వ్యక్తపరచండి. తన కష్టాలను మర్చిపోయి మన ఇష్టాలను గౌరవిస్తూ మన అభివృద్ధి కోరుకునే తల్లులందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ విజయలక్ష్మి, శ్యామల, లక్ష్మీకుమారి, పసుమర్తి సుజాత, చల్లా కవిత, గల్లా కవిత, దూబిశెట్టి కళ్యాణి, గాయత్రి, లక్ష్మి కుమారి, సుగుణ, సునీత, శిల్ప, రజిని, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నెల్లూరు సిటీ నాయకులు గుర్రం కిషోర్, అనుదీప్, పేనేటి శ్రీకాంత్ తెలుగుదేశం నాయకులు శ్రీనివాసులు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అరెస్టుపై ఆర్ పి ఐ పార్టీ వినూత్న నిరసన



**నెల్లూరు కార్పొరేషన్, మే 11 ప్రభాతవార్త:** జర్నలిస్టులను అన్యాయంగా అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని వ్యతిరేకిస్తూ నగరంలోని స్థానిక విఆర్సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఆర్ పి ఐ నాయకుల చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ పి ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు మాట్లాడుతూ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి ప్రాంతంలోని విలేకరులను అరెస్టు చేసి జైలుపాలు చేయడం ప్రజల గొంతును నొక్కేయడమేనని అన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని జర్నలిస్టుల మీద దాడులు చేయడం ,అక్రమ కేసులు పెట్టడం ఆనవాయితీగా మారిపోతుందని ఆరోపించారు. ప్రభుత్వ ధనాన్ని , సహజ వనరులను దోచుకోవడాన్ని ఎక్కడికక్కడ ఎండ కడుతూ అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వ అధికారులకు సమాచారం తెలియచేసే విధులలో జర్నలిస్టులు ఉంటున్నారని తెలిపారు. పాత్రికేయులు ఎక్కడ ఏ సంఘటనలు జరిగిన వాళ్ళ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ఆ ప్రాంతానికి చేరుకుని అక్కడ వాస్తవాలు తెలుసుకుంటారే తప్ప ఆక్కడ జరిగే సంఘటనలకు వారికి ఏం సంబంధం ఉండదన్నారు. కావలికి చెందిన విలేకరుల అరెస్టు ముమ్మాటికి రాజకీయ కక్షేనని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని జిల్లాలో ఎక్కడ కక్ష సాధింపులకు పాల్పడిన అక్కడ ఆర్ పి ఐ పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు, నిరసనలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరికొండ సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టపు రంగారావు జిల్లా ఉపాధ్యక్షులు దుంపల సుబ్బారావు బత్తల మధుసూదన్. జిల్లా కార్యదర్శి వజ్జా సుధాకర్ .దాసరి దుర్గాప్రసాద్. హరి నిమ్మల సుబ్బయ్య. కంచి అశోక్. అచిత్. రాజా. యూత్ జిల్లా అధ్యక్షులు ముసలి జయరాజ్ ప్రశాంత్ ఎస్. కె బాబు మీడియా ఇంచార్జ్ బెల్లంకొండ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు

## సింహ వాహనంపై శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని చిద్విలాసం



**పెంచలకోన(రాపూరు), మే 11, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా ఆదివారం స్వామి వా రు సింహ వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం5 గంటలకు శ్రీవార్ల కు పూలాంగి సేవ నిర్వహించారు. 8 గంటలకు స్వామి వారిని పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించి స్వామి వారికి సింహ వా హన సేవ నిర్వహించారు. సింహ వా హనంపై కోలువు తీరిన శ్రీవారు గిరి ప్రదక్షిణ చేస్తూ మంగళవాయిద్యాలు, భా జా బజంత్రీలు, గిరిజన వాయిద్యాల న దుమ కోనలోని మాఢవీదులలో విహరించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్ర మంలో పాల్గోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, గోనుపల్లి సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, సేవా కమిటీ సభ్యులు రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హజరత్ నాయుడు, తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహా రావు, పెమ్మసాని సుగుణమ్మ, మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు, దాసరి బాస్కర నాయుడు, యం.వక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు తదితరులు వున్నారు. స్వామి వారి పూజా, కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో తిరుమల వేదపాఠశాల పంచరాత్ర ఆగమ పండితులు రామానుజాచార్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, మోక్షజ్ఞ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## పాకిస్తాన్ టెర్రరిస్టులు దొరికినా.... కాకాణి మాత్రం దొరకడంలేదు

### - ఎమ్మెల్యే సోమిరెడ్డి ఎద్దేవ




మనుబోలు మే 11 ప్రభాతవార్త పాకిస్తాన్ టెర్రరిస్టులు దొరికినా ఆంధ్రరాష్ట్రం నెల్లూరు జిల్లాలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాత్రం దొరకడం లేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవ చేశారు. ఆదివారం నాడు ఆయన మనుబోలులోని గురువింద పూడి గ్రామంలోని గ్రామ దేవత శ్రీ ఓ సూరమ్మ తల్లి ప్రహారీగోడ శంకుస్థాపనకు విచ్చేసి స్ధానిక విలేఖర్లతో మాట్లాడారు. దోపిడి చేసి తప్పించుకోవడంలో కాకాణి నంబర్ వన్ అంటు విమర్శించారు. వైసిపి నేత మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పై ఘాటు వ్యాఖ్యాలు చేశారు. పేదల ఎస్సీ ,ఎస్‌టి భూములు కొట్టేసిన ఘనత కాకాణిదే అన్నారు. కాకాణి నేరాలు, ఘూరాలు పాపాలపై ఓ పుస్తకం వ్రాయవచ్చునని ఎద్దేవ చేశారు. గత ఐదేళ్ళలలో టిడిపి శ్రేణుల ఫైన దాడులు చేసి వాళ్ళ ఆస్తుల ద్వంసం చేసిన చరిత్ర కాకాణి గోవర్ధన్‌రెడ్డిదే అని ఆరోపించారు. నాపై విదేశాలలో వెయ్యి కోట్లు ఆస్తులు ఉన్నాయని నకీలి పత్రాలు సృష్టించి దొంగకేసులు పెట్టాడని అప్పట్లో ఆ కేసులో రెండు నెలలు కనిపించకుండా పోయాడని సుప్రీం కోర్టుకు వెళ్ళి కండిషన్ బెయిల్ తెచ్చుకున్నాడని ఇప్పుడు కూడా అలాగే 45 రోజుల నుండి కనబడలేదని విమర్శించారు. కాకాణి వలన 25 మంది ఉద్యోగులు సస్పెండ్ అయ్యారని విమర్శించారు. మైనింగ్ ఇసుక గ్రావెల్ టోల్ గేట్లు ఇలా ఎన్నో దోచుకున్నారని విమర్శించారు. అందరు నన్ను కాకాణి ఎక్కడ ఉన్నారని అడుగుతున్నారని నాకు ఎలా తెలుస్తుందని సెటరైలు వేశారు. ఆయన చేసిన పాపాలకు అనుభవించక తప్పదని అన్నారు. ఆయన వెంట గాలి రామకృష్ణారెడ్డి పొన్నూరు రామకృష్ణయ్య, మస్తాన్‌నాయుడు బొమ్మి సురేంద్ర వేడి చెర్ల వెంకటరమణారెడ్డి, చెన్నూరు సుధీర్‌రెడ్డి సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్ బండికట్టు రవి రాయపాటి కిరణ్‌కుమార్ ,మధునాయుడు మండల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## షార్ట్ ఫిలింను రిలీజ్ చేసిన డీఈవో



**కొడవలూరు, మే 11, ప్రభాతవార్త :** మండలంలోని గండవరం పంచాయతీ హై స్కూల్ హిందీ ఉపాధ్యాయులు నాగ భూషణం విద్యార్థులచే షార్ట్ ఫిలిం విడుదల జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో చేతుల మీదగా జన్మదిన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఎంతో విద్యార్థులపై హిందీ ఉపాధ్యాయుడు టెక్నాలజీని ఉప యోగించి ఆసక్తికరంగా షార్ట్ ఫిలిం ప్రారంభం చేసి తద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా అధ్యయానికి తోడ్పడడం ఎంతో సంతోషకరమైన విషయమని కొనియాడారు. అనంతరం హిందీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శ్రీ అభయ లక్ష్మీ నరసింహస్వామి వారిజయంతి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కందుకూరు, మే 11, ప్రభాతవార్త** గుడ్లూరు మండలం పరకొండపాడులో గ్రామ పరిధిలోని వద్ద మూడివారిపాలెంలో అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించిన శ్రీ అభయ లక్ష్మీ నరసింహస్వామి వారిజయంతి వార్షికోత్సవ కార్యక్రమంలో కందుకూరు శాసనస భ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనాల నడుమ ఆలయ ప్రాంగణంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి వేద పండితులు స్వామి వారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ అభయ లక్ష్మీ నరసింహస్వామి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందానిచ్చిందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒత్తిడి లేని భవిష్యత్తు యోగాతో సాధ్యం



**వింజమూరు, మే 11, ప్రభాతవార్త** ఒత్తిడి లేని భవిష్యత్తు యోగాతో సాధ్యమని ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో11వ రోజు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంధాలయ అధికారిజ్యోతి కొం దయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మా ట్లాడుతూ మానవుడు అనేక రకాల భావా వేశాలకు ఒత్తిడిలకు పనుల తొందరలోనే ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. శారీరకంగా మానసికంగా అనేక రోగాల భారిన పడి బాధలు పడుతున్నారన్నారు. ఈ బాధల నుండి బయటపడడానికి యోగం యోగాసనాలు ధ్యానం నిరపాయకరమైన సులభ సాధనాలను సంప్రదాయాలు ఆధునిక వైద్యులు కూడా చెబుతున్నారు. యోగం అనగా కలయిక కలుపుతానే అర్ధం శరీరాన్ని మనసును ఆత్మను కలపడం దీని ప్రత్యేకత మనిషి తన అంతరంగిక శరీర భాగాల కార్యకలాపాలను బాహ్య శరీరక క్రియ కళాభావాలను మనసంతానం చేసుకుని గజిబిజి లేకుండా సుఖ జీవనం గడపగలుగుతాడని తెలిపారు. యోగాసనాలకు స్త్రీ, పురుష బేధం లేకుండా జాతి కుల మత భాషా వరం మొదలైన తేడాలు లేకుండా ఎవరైనా చేయవచ్చు అన్నారు. ఆసనాలు వేయడం అని ధ్యానం చేయడం అని ఈ రెండింటిని చాలా మంది భావిస్తుంటారు. యోగం అనేది ఈ రెండే కాక ఎనిమిది అంశాలు కలిగి అష్టాంగ మార్గంతో ఉంటాయన్నారు. యోగాలో 8 అంశాలు ఉంటాయని అవి యమా నియమా ఆసనా ప్రాణాయామా ప్రత్యా ఆహారం ధారణ ధ్యానం సమాధి అనే రకాలుగా ఉంటాయన్నారు. ఇదే ఆత్మ పరమాత్మక సంయోగం ఇందువలన ల బాధ ఆనందం అతిశయం దు:ఖం మంచి చెడువంటి కష్టం కలిగించే భావాలు పోయి ప్రశాంతి ఆనందం ప్రాప్తిస్తాయని తెలిపారు.

## చెత్త ఇలా ఉంటే .. నీరు పారేది ఎలా



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** ఒకవైపు ప్రభుత్వం స్వచ్ఛ గ్రామాలుగా మారాలని ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని ఊకదంపుడు ఉపన్యాసాలు చేపడుతున్నా ప్రూజల్లో కానీ, పంచాయతీ పాలకుల్లో కానీ ఎటువంటి స్పందన లేదు. ఫలితంగా ఈ రహదారిలో నడిచే వారు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రధాన కాలువ ప్రస్తుతం డస్ట్‌బిన్‌గా మారింది. ఈ దుస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కాదు.. నియోజకవర్గానికి మండల కేంద్రం అయిన కోవూరు ప్రధాన రహదారి తాలూకా ఆఫీస్ సెంటర్‌లో నెలకొంది. పాలకులు గానీ, పంచాయతీ అధికారులు కానీ ఈ కాలువ క్లీన్ చేయాలనే ఆలోచన లేకపోవడంతో కాలువ మొత్తం ప్రజలు వేసిన వ్యర్థాలతో నిండిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువ శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కోనలో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

పెంచలకోన (రాపూరు), మే 11, ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా ఆదివారం సాయంత్రం స్వామి, అమ్మవార్లకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. కోనకు వచ్చిన ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దంపతులకు ఆలయ అధికారులు, అర్చక స్వాములు సాధరంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామి వారికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు ఎమ్మెల్యే కురుగోండ్ల దంపతులకు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. ఆలయ బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సేవా కమిటీ సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్, పలువురు సేవా కమిటీ సభ్యులు టీడిపి రాపూరు మండలనాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలవురు టిడిపి నాయకులు వున్నారు.

## అలాగనాథ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే



**విడవలూరు, మే 11, ప్రభాతవార్త:** మండలం పార్లపల్లి గ్రామంలో వెలసియున్న అలగనాథ స్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు పాల్గొన్నారు. స్వామి అమ్మవార్లకు వివిధ రకాల పూజలు, అభిషేకం, అర్చన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. భక్తులు వందల సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మాజీ ఏఎంసీ ఛైర్మన్ పుండ్ల అచ్యుత్ రెడ్డి, మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ సుదీప్, మురళి రెడ్డి, తాత బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, సీనియర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.